కాంగ్రెస్ కబుర్లు

Vizagapatam, 1924

Record no. 773

Kāṅgres kaburlu

Vizagapatam, 1924

Record no. 773

కాంగ్రెస్ కబుర్లు.- 1. కూర్పు.- Vizagapatam : The King and Co., 1924.
32 p. ;15 cm.
Record no. 773

Kāṅgres kaburlu.- 1. kūrpu.- Vizagapatam : The King and Co., 1924.
32 p. ;15 cm.
Record no. 773

కొంగాపు కళ్లు

చరిత్ర

Sho. 434

Acc no. 10900

773

ఆంధ్రసంజీవినీ గ్రంథమాల.

అనుబంధము ౬.

కాంగ్రెస్ కబుర్లు.

మొదటికూర్పు 1000 ప్రతులు.

PRINTED AT THE KING & CO'S.,

L. N. PRESS,

VIZAGAPATAM.

1924.

Price Rs. 0-1-6]

శ్రీరస్తు.

శుభమస్తు-అవిఘ్నమస్తు.

కాంగ్రెస్ కబుర్లు

—◆ ప్రథమ రంగము ◆—

రోయల్ లాడ్జి (Royal Lodge.)

విశాఖపట్టణము.

భూషణరావు లాడ్జిలో నొంటరిగాఁ గూర్చుండి ఈక్రిందివిధముగా వితర్కించుకొనుచుండెను.

భూ—(తనలో) నేఁడు సుబ్బఁ డేమికారణముచేత నోగాని, టైమునకు సరిగావచ్చుటలేదు. అబ్బో! వాఁడెక్కడ? ఇప్పుడు విపరీతగాథలో మునిఁగి యున్నాఁడు. కాకినాడ కాంగ్రెసునకు బోవుద మని వింతవింతె ఖద్దరుబట్టలను కొనుచున్నాఁడు. ఔను; "స్వర్గమునకు వెళ్ళినా, సవతిపోరు తప్ప" దన్నట్లు కాంగ్రెస్సనుపోవుచూ, విదేశీ

గుడ్డలే ధరించుటా! ఇక్కడంటే "స్వదేశీగుడ్డలు బరువు, నేను మోయలే" నని షోకుగా గ్లాస్గో మల్లువంచలు, సిల్కు షర్టులు మేలుగా బనాయించాఁడు. కాని కాకినాడ కేగుట సెటిలైనతర్వాత నేను "స్వదేశీగుడ్డలు దాల్చకపోతే తిట్టుదు" రని చెప్పుటవలన నవి కొంటానన్నాఁడు. కాని నిజమైన యభిమానముచేత కాదు. ఇట్టి స్వమత స్వదేశాభిమానశూన్యులుండిన స్వరాజ్యము వచ్చుటెట్లు? "స్వరాజ్యము రావడము లేదు; గాంధీ తదితర నాయకులు మోసపుచ్చుచున్నా" రని చెప్పుట తిసులభము. విదేశీగుడ్డలు మాని స్వదేశీగుడ్డలు కట్టుడని నాయకు లెప్పుడును పోరుచున్నను వారి వాక్యములు చెడచెవిని పెట్టి, సరదాగా మీటింగులకు పోయి, వారి దీర్ఘోపన్యాసములను విని, ఇంటికివచ్చి మరల యథాప్రకారముగా మామూలు ప్లెజర్సులో మునుఁగుట ప్రాక్టీసైపోయినది! తత్కారణముననే మన భరతమాత సర్వసంతాపకారణంబగు దారిద్ర్యదేవతకు వశవర్తినియై యుండుట మనకుఁ దెలిసిన విషయము

దానికి కారణము మన యశ్రద్ధయే. కాన నేటికైన తెలివితెచ్చుకొని మన భరతమాత శోకమాప యత్నింపవలయును. తల్లి నైచ్యమునకుఁ బాల్పడి పెక్కు కష్టములకులోనై కుందుచు యశ్రుపూరిత నేత్రములతో కుమారులమగు మనప్రక్క చూచుచుండ తల్లిని చెఱనుండి విడిపింపకుండుటకే కఠినహృదయుని మానసమొప్పును? భరతమాత దుస్థితిబాప బద్ధకంకణులై మహాత్మ గాంధీ ప్రభృతులు తమ సర్వస్వము స్వరాజ్యనిధికొసఁగి జాతీయ విద్యాలయములు స్థాపించి విద్య నుచితముగాఁ జెప్పునట్లేర్పాట్లు చేసి పలుకష్టముల కోర్చియుండుట మనకుఁ దెలిసినదే! అట్టి పురుషోత్తములే స్వదేశ వస్త్రములు ధరించి దేశమాత దుఃఖోపశమన మూలసూత్రమగు స్వరాజ్యమునకుఁ బాటుపడుచుండఁగా మనబోంట్లు "స్వదేశీగుడ్డలు ముతక, కట్టుట కష్టము, కట్టిన మోయుట కష్టము" అని విపరీతోపన్యాసములు గావించు టెంతటి యవివేకపుఁ బని! అందుచేతనే మన సుబ్బిగానికి భగీరథీ ప్రయత్నంబున, మిరియాలఖర్చని

వెనుదీయక బోధించి బోధించి, తుట్టతుదకు వానిచే స్వదేశవస్త్రములు కొందు ననిపించితిని. కాని వాఁడు మిక్కిలి తుంటరి. స్వదేశీగుడ్డల మాట కేమిగాని కాకినాఁడ F. S. కొడతానం టున్నాఁడు. ఎంత చెప్పినను వినుట లేదు. డబ్బు ఖర్చు అదియున్నచో పదిసార్లు కాఫీ క్లబ్బునకు పోవచ్చునని నాకు సమాధానము చెప్పినాఁడు. కాని వాఁడు వచ్చు వేళ యతిక్రమించినది. నేఁడు క్రొత్తగుడ్డలు కొనుటలోఁబడి నాకు చేసిన ప్రామిస్ (Promise) మఱచిపోయి యుంటాఁడు. పోనీ రేపు వస్తాఁడుగదా చూద్దాము. నౌ ఇటీజ్ హైటైమ్ ఫర్ మీ టు గో టు మీల్స (Now it is high time for me to go to meals) అని వితర్కించుకొనుచు నచోటు బాసి పోయెను.

— ద్వితీయ రంగము —

వైకుంఠరావుగారి గృహము.

వైకుంఠరావు—సోమసుందరశాస్త్రి.

వైకుం—శాస్త్రిగారూ! మీరు కాకినాడ కాంగ్రెసునకు రావలయును సుమండీ!

సోమ—బాబూ! నన్ను బలవంతపెట్టకు. అక్కడకు వచ్చినవారందఱు కలసి మెలసి తిరుగుచుందురు. జాతి మతభేదము లెంచరు. కాన నే రాదలఁచుకోలేదు. కర్మం! మాలవానినిసహా మనతో సమానముగా చూడవలెనఁట! ఎంతకష్ట మెంతకష్టము! మన ప్రాచీనాచారములు నశించిపోవుచున్నవి. బ్రహ్మద్వేషము ప్రజ్వరిల్లినది. నాజన్మంలో మాలవానిదగ్గఱ నిల్చుండలేదు. ఇట్లుండ నీ కాంగ్రెస్ విషయమై నాయాచారముల ననాచారములుగా నొనర్చు టెంతకష్టము! మాలవానితో భుజం భుజం కలిపి తిరుగవలెనఁట. అది నావల్ల కాదు. నీ యిష్టమైతే వెళ్ళు గాని నే నెంతమాత్రమును రాఁజాలను. పదే పదే నన్ను తద్విషయమై ప్రశ్నించకుము.

వైకుం—మీరు సహాయ నిరాకరణముయొక్క ముఖ్యోద్దేశము గ్రహించలేదు. మహాత్మా గాంధీ మొదలగు నాయకుల యభిప్రాయములు మీరు మిసండర్‌స్టాండు (Misunderstand) చేసుకొనియుంటారు. మనము స్వరాజ్యము కావలెనన్నచో ఐకమత్యము వహించియుండవలె. ఐక్యముగానున్నచో జాతి మతభేదము లంతగా పాటించరాదు. ప్రతి మనుజుని సోదరభావమున జూచుచుండవలెను. ప్రాచీన స్థితిగతులను గమనించినచో పూర్వము మన దేశ మెట్టి యున్నత స్థితిలోనుండెనో తెలియనగును. పూర్వపు స్థితిగతులు, ఇప్పటి స్థితిగతులు గమనించినచో పెక్కుభేదములు గోచరమగును. కాలమునుబట్టి స్థితిగతులు మారుచుండునుగదా! తాతగారూ! ఇప్పుడైన మన దుస్థితి తెలిసికొన్నారా?

శాస్త్రి—మాలవానిని సోదరునిగా భావించుట యసందర్భము. అసంగతము. అనాచారము. అసహ్యము. గాంధీ బోధించినను 'బూండీబోధించినను నేనట్లు చేయనొల్లను.

వైకుం—అయ్యా! నిష్కారణముగా పూజ్యుడగు

గాంధీమహాత్ముని నిందించుటచే మన హేయగుణము వెల్లడియగును. అది మిక్కిలి తెలివితక్కువపని. మాలవానితో సోదరభావము వహించియుండవలెననుటలో సంబంధబాంధవ్యము లుంచుకొనవలెనని కాదు. వారిని పూర్వమువలె బహిష్కరింపక ఉచితరీతిని చూడవలెననిగాని వారితో ఇంటర్నల్ కమ్యూనికేషన్ (Internal Communication) ఉంచమని మహాత్ముని యుద్దేశముకాదు. దీనికి మీ రేమందురు?

శాస్త్రి—అనుటకేమున్నది! ఉడతవలెనున్న నీవు నాకు నీతులు బోధించవలసినకాలమును వచ్చెగా! అంత దురాచారముకూడదు! బ్రాహ్మణజాతివారమగు మనము మాలవారిని మనతో సమానముగా జూచు టెంతయూ అవమానకరము.

వైకుం—అయ్యా! ఇటువంటి భేదాభిప్రాయముల వలననే భరతఖండమున నైకమత్యమనెడి రత్నము మాయమాయెను. నేనగ్రకులజుడను, గౌరవార్హుడనని నుడువుట గొప్పతప్పు. మనమెట్లు పుట్టితిమో వారును అట్లే జన్మించిరి.

అట్టిచో మనకును వారికిని భేదమున నెట్టిది! మఱియు తాతగారూ! మీరు పూర్వాచారములను నడపుచున్నామని పెద్దకబుర్లు చెప్పుచున్నారు మాలస్పృక్కు లేకుండ నిత్యకృత్యములెల్లను నెరవేర్పఁబడుచున్నవి? మీరు ట్రెయిన్ (Train) లో వెళ్ళుచున్నారుకదా మాలవాని సంబంధము లేదని చెప్పఁగలరా? ప్రతిరోజు మనముతినెడి కూరగాయలమాట చెప్పండి! చచ్చెడివారు తెచ్చియిచ్చినచో కలదు; లేనిచో లేదు! వారు తినెడు పదార్థముల సంపర్కము లేకుండ మనకొక్క కూరైన చిక్క లేదు. ఇట్టివాటితోనే మీరు తద్దినములుకూడా పెట్టుచున్నారు. ఇంతయేల? మీ కుమారుఁడు దొరగారియొద్ద గుమాస్తాగాఁ బని చేయుచున్నాఁడుకదా! అతనికి దొరగారి సంబంధము లేకుండ గడవనే గడవదు. మీరు నిజముగా పూర్వాచారములను పాటిస్తే మీ కొడుకునకు ప్రతిదినము ప్రాయశ్చిత్తము చేయవలసినది. "గొంగళిలో అన్నము తినుచు వెండ్రుకలు లెక్కిడు" నట్లు అన్నివిషయములందు మాల

సంపర్కము మనకు సంభవించియుండఁగా వారిని బహిష్కరించుటేమి? మాలస్పృక్కు వద్దని నోటిమాట చెప్పుచున్నారుకాని క్రియ శూన్యము. మీరిట్లే వర్తించినట్లైతే యే యడవులలోనో యే కొండలలోనో నివసింపవలసివచ్చునుగాని పట్టణములో నివసింపఁ దగదు.

శాస్త్రి—మాలకూడు, మాదిగకూడు కలియుచున్నదనుచున్నావు. మన పరోక్షమున జరుగుదానికి మన మేమి చేయఁగలము! సాధ్యమైనంత వఱకు తప్పించుకొనుచున్నాము. అంతేగాని మాంసముతింటామని దుమ్ములను మెడకు కట్టుకొని తిరుగుట మంచిదా?

వైశ్యం.—అట్లుచేయమని యెవరన్నారండీ? మాలవాండ్రను బహిష్కరించవద్దంటే వారిని తీసికొనివచ్చి మన పంక్తిని కూర్చుండబెట్టుకొనుమని కాదు. మనయింట్లో సర్వదా పనిపాట్లు చేయుచున్న చాకలి మంగలి ఏత మొదలగు జాతులవారి నెట్లు భావించుచున్నామో అట్లే వారినికూడా చూడాలి. ఇదే ప్రస్తుతము మనకుఁ గావలసినది.

శాస్త్రి—అవునోయి నీవన్నది సరియేగాని తాత ముత్తాతలనుండి సంపర్కము లేనివాండ్రతో నిప్పుడు సంపర్కము కలిగించుకొనవలనన్న మనసెట్లొప్పును ?

వైకుం—తాతగారూ ! బజారులో చచ్చిడిది మీ చేతిలోని కూరగాయలు లాక్కొనుచున్నప్పుడు మనస్సెట్లొప్పినదండి ?

శాస్త్రి—(దీనికి సమాధాన మేమిచెప్పుటకును పాలుపోక ఊరకుండెను).

వైకుం—కనుక మనమెల్లరము జాతిభేదములేక సంచరించవలెను. అట్లైననే స్వరాజ్యసాధనము సుసాధ్యమగును. ఇవెల్ల జరుగఁబోవు కాంగ్రెస్ లో తెలియఁగలవు మన మచ్చటికిపోయి అచ్చటి నూతన తీర్మానములు విని కర్తవ్య మొనరించుకొందము.

శాస్త్రి—బాబూ ! ఏదో నీతో ఇంతసేపు వాదించితినిగాని నాకుమాత్ర మచ్చటకు రావలెనని యిష్టములేదనుకొన్నావా? ఆనాయకుల మహోపన్యాసములు వినవలెనని నాకును కుతూహలముగానె యున్నది. నేను కొంతధనము తేనున్న

రాఁజాలను. అందుకై ప్రయత్నించుచున్నాను. ఏమయినను రేపే ప్రయాణము !

అది విని వైకుంఠరావు సంతోషించి తన యింటికి పోయి ప్రయాణమునకు వలయు సన్నాహములొనరింప నెంచెను.

—♦ తృతీయ రంగము ♦—

రోయల్ లాడ్జి. (Royal Lodge.)

[విశ్వనాథరావు, సుబ్బారావు.]

విశ్వ—సుబ్బారావూ ! మన కాకినాడ ప్రయాణము మరచిపోయావేమిటిరా ?

సుబ్బా—అబ్బే లేదురా ! మరచిపోతానా ? దానికై డబ్బుఖర్చుపెట్టి ముతక స్వదేశీబట్టలు నిన్ననేకదా కొన్నాను. నేను నా లైఫ్ టైము (Life Time) లో విలేజ్ బ్రూట్స్ కట్టుకొను నిట్టి ముతకబట్టలు కట్టేనా ? కాంగ్రెసు, పోనీ కదా యని కొన్నాను. లేకుంటే కొంటానటా ?

విశ్వా—నీ సుకుమారం మండినట్లే ఉంది. స్వదేశీ గుడ్డలు ముదుకా? కట్టలేవూ? అవి కట్టినవారు విలేజి బఫూన్సా? మన తెలివి యీలాగు తగులడడంచేతనే మనదేశమిట్టి నీచస్థితికి వచ్చినది. మనకు దేశాభిమానము లేదు. కనుకనే మనబట్ట మనము కట్టుకోవడము కష్టముగా కనిపించుచున్నది. మన తాతముత్తాతలే బట్టలు కట్టినారు? ఈపాడుముండా విదేశీబట్టలు వచ్చి మన చేతిపనులను నశింపఁజేసినవి.

సుబ్బా—ఓయీ నీవు వటవట వాగితే నేఁ జెప్పలేను. కాని మన దేశముయొక్క హీనస్థితికిని స్వదేశీ గుడ్డలకును సంబంధ మేమున్నదో చెప్పుము?

విశ్వా—ఓరీ సుబ్బా! మన విశాఖపట్టణములో బీచ్ మీటింగులెన్నో జరిగేయి. అందలి యుపన్యాసములన్నీ విన్నావు. ఇంకనూ దెలియలేదా? మనకు కావలసినవి ముఖ్యముగా అన్నవస్త్రములు. అన్నమునకెంతఖర్చో వస్త్రములకు కూడ రమారమిగ నంతే ఖర్చగుచున్నది. వస్త్రములకై మన దేశమునుండి అరువదికోట్ల

రూపాయలు విదేశములకుఁ బోవుచున్నవి. అవి యన్నియు మనదేశములో నిలచిపోయిన నెంత బాగుండునో చూడుము.

సుబ్బా—ఏమిబాగుండును? అదంతయు సాలెవాండ్లకుగాని మనకేమి లాభము?

విశ్వా—అయ్యో వెఱ్ఱివాఁడా! మనలో నెవరో కొందఱు ధనికులైతే మంచిదికాదా? మన దేశము ధనసంపన్నమైన మనకు లాభము కాదా? అందులో ఖద్దరొక్కటి ముఖ్యమైనదని నాయకులు నిర్ధరించినారు........(అని యూరకుండి మరల) అదిగో మన భూషణరావు వచ్చుచున్నాఁడు.

సుబ్బా—ఓహోహో! మన ముతకగుడ్డల మోటు మానిసిగారా!

(భూషణరావు ప్రవేశించును.)

విశ్వా—కమాన్ భూషణా! నీకొఱకే యెదురు చూచుచున్నాము.

భూష—ఓహో! సంతోషము. కాని మనము కాకినాడ పోవుటెప్పుడు?

సుబ్బా—ఎప్పుడైతేనేమి! మన F. S. మనకుంది

కదా ! తొందరెందుకురా ?

భూష—నేను చెప్పవలసినదేదో తొలుతనే చెప్పితిని. యిష్టమైతే కొట్టండి. లేనిచో మానండి. మీయిష్టమువచ్చినట్లు చేయండి ! నేనావిషయమై ప్రయత్నింపను. అట్లైన మానముపోవునంటినిగాని స్వలాభాభిప్రాయముచే గాదు. పోనిండు. రేపు పోదము. కాంగ్రెస్ రేపటినుండి మొదలు.

విశ్వ—సుబ్బా ! మన భూషణరావు టిక్కెట్టు కొనవలసినదని నొక్కి నొక్కి చెప్పుచున్నాడు. నాకును టిక్కెట్టు కొంటే మంచిదని తోచుచున్నది. కావున నిప్పటిమట్టుకు టిక్కెట్టు కొనుక్కొనియే అందఱము హాయిగా పోదము. పూచీ పేచీ లేనిపని యిది !

సుబ్బా—అట్లైన డబ్బు నిష్కారణముగా నేలపాలు చేసినవారమగుదుము. పోనిండు. మీరు టిక్కెట్టు కొనుక్కొంటే కొనుక్కొనుడు. నేను మాత్ర మట్లు చేయను. సామాన్యపు దినములలోనే నేటిక్కెట్టు కొనలేదు. ఈ మహాజన

సమ్మర్దములోఁ గొందునా ?

విశ్వ—భూషణా ! నీతో కూడ మేము టిక్కెట్టు కొనియే వచ్చెదము.

భూష—సంతోషము ! సంతోషము !! నేఁడు సుదినము. రేపే ప్రయాణము. మనమందఱ మిట నుండియే బయలుదేరుదము.

(అని ముగ్గురును నిష్క్రమింతురు.)

—చతుర్థ రంగము—

పెండ్లికి బయలుదేరినట్లు మన విశాఖపుర మిత్రులందఱు మూటలు గట్టుకొని బయలుదేరిరి. రైలుస్టేషనుకు అందఱును వచ్చిరికాని ప్రజాబాహుళ్యముచే నందఱు నొక్కచోఁ గూర్చుండి పోవుట కుదరలేదు. ఎట్లయిననేమి సాయంసమయమునకు క్రమముగా ధూమశకటము కాకినాడకు వచ్చెను. వాలంటీర్ల సాహాయ్యమున అందఱును వారివారి బసలకుఁ జేరుకొనిరి. నాయకులనుగూడ

వాలంటీర్సు వారి గుడారములకుఁ దీసికొనిపోయి వలయు నుప చారములంజేసి యాగుడారముల చుట్టుదిరుగుచు నితరుల నాదరికి రానీయకుండ వచ్చినవారి వస్తువులుపోనీకుండ సిద్ధమాని కావలి కాచుచుండిరి. ఆహా! వారి స్వార్థత్యాగ మాదర్శ ప్రాయముగదా! విశాఖపట్టణ మిత్రవర్గముకూడ నతికష్టముచేఁ దుద కొకచోట చేరుకొనిరి. వీరు విశాఖపట్నములోనే కాకినాడలోఁ దాము బస చేయవలసిన స్థలమును నిర్ణయించుకొనుటచే రైలు దిగగానే వారందఱు నొక్కచో చేరగల్గిరి. వారొక్కరి నొక్కరు బల్కరించుకొని యొక్కచో గూర్చుండి యిట్లు సంభాషించుకొనిరి.

భూ—ఏమోయీ! ప్రభాకరరావూ! మరి రైలులో కనపడ్డావే కావు!

ప్ర—ఏమి కనఁబడను? కదిలితే ఇఁక కూర్చుండ చోటు దొరకదని భయముచే పెట్టెలోనుండి పైకి రాలేదు.

భూ—మనవాళ్ళందఱును వచ్చినట్టేనా! మన సుబ్బిగాడేడీ?

సు—ఇదిగో! ఇక్కడనే యున్నానోయి!

భూ—ఏమిచేసేవు? యఫ్ యస్సే కొట్టేవా?

సు—లేకపోతే టిక్కట్టు కొంటానా?

విశ్వ—ఇట్లగునంటే నేను టిక్కట్టు కొనకపోదును. చామర్లకోటలో టిక్కట్టు అడిగినవాడే లేడు,

సు—మీ కేమి వర్యాయుండదు, డబ్బు ఖర్చుపెట్టకుండా పోవచ్చును, రండీ యని నేను మొదటనే చెప్పేను. మీరు విన్నారా!

భూ—ఇంతమందిలో నీవొక్కడివిగనుక నెట్లో తప్పించుకొని వచ్చేవు. మనమందఱము నట్లు చేసిన యేమగును?

సు—నేనొక్కడనే యనుకొన్నావా! నావలె వచ్చినవారు వందలున్నారు. మఱియొక సమాచారము విన్నావా? టిక్కట్టు కొనకపోవడము నరేకదా. సెకండుక్లాసు బండిలోగూడ గూర్చుండి వచ్చేము.

విశ్వ—అదేలాగు.

సు—నరసీపట్టణములో [illegible]వద్ద బండి నిలిచియున్నపుడు స్టేషనుమాష్టరుగారిని జూచి "అయ్యా! ప్రజ క్రిక్కిరిసిపోయినారు. ఊపిరితిరుగలేదు. మాకు దారిచూపితేగాని వీలులేదు" అని చెప్పేను.

అతడు మాకుస్థితిచూచి అప్పొక్కనున్న సెకం
డుక్లాసు బంకి ఖాళీగాయుండగా నందులో కూ
ర్చుండమన్నాడు. మేము హాయిగా వచ్చేము.

విశ్వ— మాకంటె నీవే నయము. దమ్మిడీ ఖర్చులే
కుండ వచ్చేవు

భు.— సుబ్బీ! టిక్కట్టుకు డబ్బు ఖర్చుపెట్టకుండ
నెట్లో వచ్చేవు కాని యిక భోజనముమాట
యేమిచేస్తావు పూటకు 14 అణాలిస్తేగాని పెట్ట
నే పెట్టరట? అదియైన దొరకునో దొరకదో.

సు— అట్టి బాధలన్నీ మీకుగాని నాకు లేవు.

భు— ఎందుచేత.

సు— నామెట్టుకు డీ. పీ. యొకటే యున్నది.

భు— డీ. పీ. యేమిటిరా!

సు— యస్. యస్. వంటిదే యిదిన్ని.

భు— అంటే యర్థమేమిటోయి! వ్యాసఘట్టము
లాగున వేసితివి.

సు— నీకు తెలియదా! డీ. పీ. యనగా ధర్మపిండ
మని యర్థము.

భు— ఓహో! ఇదటా యర్థము బాగుంది కాని
ప్రతియింట్లో వండుకోవాలని యున్నారు. నీ

కన్నము పెట్టేవా రెవ్వరు?

సు— ఒక్కొక్కయింట్లో నూర్గురుంటే నేను నూట
యొకొక్కవాడను. అందరుపెట్టగా నాకొక్క
డికిని బెట్టలేరేమి! నే నూళ్లోకిబోయి భుజించి
వచ్చెదను అని చెప్పి వెళ్ళిపోయెను.

తక్కినవారందరు నెట్లో యారాత్రి భుజిం
చి యా ధర్మసత్రములో పండుకొనిరి.

— ♦ పంచమ రంగము ♦ —

మన స్నేహితబృందము గాంధీనగరములో
దిరుగుచు తన్నిర్మాణ చతురత కచ్చెరువందుచు
కాఫీహోటలు సమీపించిరి. అంత వారిలో ప్రభా
కరరావు " స్నేహితులారా! ఆకలి మెండుగనున్న
ది. నిన్న యుడికియు నుడుకని యన్నము తినుటచే
కాబోలును నేడు చాలా డిజ్జీ (Dizzy) గానున్న
ది. కాని Morning న Free Motion అయినట్లున్న
ది. కాఫీ యలవాటగుటచే టైముకు నాలుగుచుక్క
లైనను పడనిమొదల వేళకు నల్లమందులేని ముసలి
వానిభంగి గిరగానుందును. మనను కుదుటనుండదు.

కనుక అందఱము వెళ్ళుదము" అనెను.

విశ్వ—ప్రభాకరా! స్వర్గానికి వెళ్ళినా సవతిపోరు తప్పదన్నట్లు కాకినాడకువచ్చినా నీ గొడవ మాను తప్పినది కాదు. నీతిండి కద్దూ, మితము లేకున్నట్లున్నది. నీతిండి బంగారముకాను! చంపుకొని తింటున్నావు. అరగనితిండి మఱి నీకింకను తెలియకున్నది. తిను, తిను! "ముందున్నది ముసళ్ళ పండుగ" అన్నట్లు నీవు మున్ముందు రోగపీడితుండ వగుదువు! ఇట్టి సమయములోనే జనులు పలువిధ రోగములకు లోనగుదురు. కాన మనము మోతాదుగాం దినవలెనుగాని చిత్తమువచ్చినట్లు తినకూడదు!

ప్రభా—ఏమయినాసరే! గాని కాఫీలేకుంటె నిధనము.

మిగిలిన ఆయిదుగురుగూడ ప్రభాకరరావువలెనే చెప్పిరి విశ్వనాధరావంత కాంప్రమైజు (Compromise) అయి కాఫీక్లబ్బులో దూరి యింత పొట్టలోం బోసికొని నాలుగు రూపాయల నోటును దిని రూపాయి చేతిలో పెట్టి ఆఫ్ (off) ఆయే ముఖాలు సాహసమున

కచ్చేరువంతను బుక్ స్టాల్సు (Book Stalls) వైపున కరిగిరి.

భాస్క—ప్రభాకరా! ఈరాజకీయ పుస్తకములను కొనరా!

ప్రభా—ఒరే! అవెందుకురా! ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలోని ట్రాన్స్లేటెడ్ డెటెక్టివ్ నోవెల్సు (Translated detective Novels) ఉండంగా రాజకీయ పుస్తకము లెందుకురా మనకు?

వైకుం—ఒరే! భగవద్గీతాది పుణ్యగ్రంథములుండ దమ్మిడీకైనను పనికిరాని పుస్తకములు కొనుట వలన లాభమేమున్నది! ఆ మహాకావ్యములను చదివినచో ఇహపర సుఖములు గలుగును.

భూప—సరే! ఇక్కడ కూర్చుంటే ఏదో ఒక బుద్ధి పుట్టుతుంది! కాన ఇక్కడనుండి ఎగ్జిబిషన్కు పోదాము పదండి.

అని యందఱును టిక్కెట్లుగొని ప్రదర్శనశాలలోనికి పోయిరి.

ప్రభా—మన Vizag దంతపుసామాన్లు చూడండి! ఎంత సొగసుగా నున్నవో! ఆ చదరంగ

బలము ఏబదియేడు రూపాయలట.

శాస్త్రి—అబ్బో! అట్టివి జమీందారులే కొనలేరు, మనం కొనగలమా!

భూష—ఈ బొంతలకోడూగుబట్ట లెంత సన్నంగా ఉన్నవో చూడండి! (అని ఆ యమ్మచున్న దానిని చూచి) అమ్మా! రోజు కెంతదారము తీస్తారు.

మనిషి—బాబూ! ఒకతులం దీస్తాము.

ప్రభా—ఆహా! ఏమి ఖద్దరుబట్టలురా! డబ్బు లేదు కాని రకానికొకటి కొనాలసి ఉంది!

సుబ్బా—ఎందు కాగొంతెమ్మకోరికలు? "నాకు డబ్బు లేదుగాని విశాఖపట్టణం కవులికి పుచ్చుకొందా" మన్నట్లు మాట్లాడుచున్నావు.

విశ్వ—ఈ స్వదేశీలాంప్లు చూశారా! Brass తో చేశారట! గోడ కమర్చుకోడానికి, టేబిల్ లైటుగా ఉపయోగించుకోడానికి, కావలిస్తే ఎత్తు తగ్గించుకోవడానికీకూడ సులువు లున్నాయంట! ఐదురూప్యములంట వీని ఖరీదు! నేనొకటి పుచ్చుకొంటాను! (అని యొకటి కొనును.)

సుబ్బా—ఒరే! ఈ స్వదేశీ నిబ్బులు చూడండి!

ఎంతషోగ్గా ఉన్నాయో! ఖరీదు 6½ annas అంట!

సుబ్బా—నేను రెండు నిబ్బులు పుచ్చుకొంటాను (అని కొనును)

భాస్క—ఈ స్వదేశీకంచాలు చూడండి! ఏలాగు తయారుచేస్తున్నారో! ఆ స్వదేశీకాండిల్సు (Candles) చూడండి ఎంత సొగసుగా నున్నవో! నేనొక డజను కొంటాను. (అట్లుచేసి) ఈ పెద్దాపురంచాకులు బాగున్నాయి; కాని బ్లేడు (Blade) దిట్టంగాలేదు.

భూష—ఒరే! పూజా పునస్కారాలు లేక మన పరిశ్రమలన్నియు మూలబడ్డాయి కాని తెలివైనవారు, నేర్పరులు మన భరతఖండమున లేకపోలేదు. కరువు కిటు నూగేము గాని మన మెంత గొప్పవారమో ఊహింపుడు. ఇప్పుడంటే దమ్మిడీకైనా చెల్లంగాని పూర్వము మన పాదాలదగ్గఱకేగా, గొప్పగొప్పవా రందఱూ వచ్చేవారూ! పోనీ! లెటస్ నాట్ థింక్ ఆఫ్ ది పాస్ట్ (Let us not think of the past) గతించినదానికై చింతించిన ప్రయోజనమేమి?

చూపినాఁడు! ప్రస్తుతమీ ప్రదర్శన శాలను open చేసిన P. C. Ray లేబొరేటరి (Laboratory) లోఁ దన జీవితము గడుపుచు స్వప్రభు మహాత్ముని సందేశ మాలించి పైకి వచ్చి రాయవు సందేశమును బెంగాలులో నూరూరికిఁ గొంపోయిన త్యాగశీలుఁడు!

సుబ్బా—అన్నీ చూచుడమయిందిగాని ఈ సెంట్రల్ హాల్ (Central Hall) మరచిపోయాము. దీనిలోకి వెళదాము రండి.

(అని యట్లు నడచుచున్నారు.)

వైకుం—ఒరే! ఈ కొప్పాక లక్క సామాన్లు చూడండి!

ప్రభా—ఈ కలర్స్ స్టూడెంటుచే తయారుచేయబడినవఁట! వాని చాతుర్య గరిమ నన్న నేత్రతరము.

శాస్త్రి—ఈచాపు 60 గజాలఁట! ఎంత చిన్న మనతలో నిమిడినది!

అట్లింకను కొన్ని వింతలు చూచి కాలాతీతమగుటచే యింటికి మరలుచుండిరి. వారు ప్రదర్శన

హాలుదాఁటి రాఁగానే ఒకఁడు టిక్కెట్టొకటి తీసికొనివచ్చి యమ్మజూపగా వారు వద్దనిరి.

సుబ్బా—ఒరే! వీఁడు మనతోఁగూడ లోనికి వచ్చినాఁడే! వీనికి మరల టిక్కెట్టెట్లు వచ్చినదో!

ప్రభా—ఓహో! తెలిసినది. వీఁడు సెంట్రల్ హాలు లోనికి వచ్చియుండఁడు! మన టిక్కెట్లన్నియు నక్కడనే కదా యిచ్చియున్నాము! వీఁడీ సంగతి కనిపెట్టి అచ్చటకు పోవుటమాని దీని నమ్ముచున్నాఁడు. అయ్యారే! మనవారి తెలివితేటలు తుద కేవిధముగాఁ బరిణమించుచున్నవో చూడుఁడు!

ఇట్లు వారు సంభాషించుకొనుచు భోజనమునకు బోయిరి.

—♦ షష్ఠమ రంగము ♦—

కాకినాడలో సత్రము.

మన మిత్రులందఱును మఱునాఁడా సత్రములో నొకచోటఁ గూర్చుండిరి. ఇదివఱకు నిరాకరణ పద్ధతుల విషయమై భిన్నాభిప్రాయము లున్నవా

రందఱు తమ దురభిప్రాయములను దొలఁగించుకో
ని సహాయ నిరాకరణపద్ధతు లవలంబించిరి

భూ—ఆహా! గాంధీనగరవిషయమై కాకినాడవా
రెంత కష్టపడినారోయి!

సు—అభ్యంతరమేమి! గాంధీనగరము కన్నుల
వైకుంఠము గాదా! అర్ధరాత్రియందుగూడ
పట్టపగటివలె నుండెను.

ప్ర—దానికేమి! అతిథులకు వారు చేసిన యేర్పా
ట్లెంత బాగున్నవో చూడుఁడు!

సు—అది చెప్పడానికి వీలులేదోయి! ఒక్క పర్యా
యము సునాయాసముగా వందమంది స్నాన
ముచేయుటకు తగినట్లు కొళాయిలు నిర్మించి
నారు.

వై—స్నానమునకేగాదు. భోజనసదుపాయములో
అంత చక్కని యేర్పాట్లిదివఱ కెక్కడను చేసి
యుండలేదఁట!

ప్ర—ఎంతచేసిన నేమి! భోజనము దొరకుటయే
కొందఱకుఁ గష్టమైనదఁట.

భూ—దానికి వారేమి చేసెదరు? ఏకకాలమున
500 మంది భుజించుట కేర్పాటు చేసినను, రో

జువకు పదేసి పండ్రెండేసి పాళీలు వేసినను భు
జింపనివారింకను మిగిలిపోయారఁట! దేశమం
తా విరిగిపడినచో నొక్కపట్టణ మేలాగు భరి
స్తుందో చెప్పండి?

శాస్త్రి—నిజమే! అప్పటికిని కాకినాడవారు కనుక
అంతమట్టుకు సప్లైచేశారు! అంతప్రజ వచ్చినం
దుకు మఱొక్కరైనచో నద్దైనను లేదు!

సుబ్బా—ఇంతప్రజ వచ్చినందుకిది విశాలమగు
పట్టణము కనుక సరిపోయినది. మన విశాఖ
పట్టణమైనట్లైతే క్రుళ్ళి క్రుళ్ళి చావవలసినదే!

భూ—ఇక్కడికి వచ్చినవారందఱిలోనూ అకా
లీలు నాకు నచ్చినారురా! వారి దేశభక్తికి
దైవభక్తికి సాటిలేదుకదా!

సు—ఔనోయి! అందుచేతనే గురకాబాగులో
వీరు గవర్నమెంటువారిని టకటక లాడించి
నారు.

భూ—ఇప్పుడుమాత్రము వారూరకున్నారనుకొ
న్నావా! నాభాలో ఎంత తంటాలుపడుచున్నా
రో దైవమునకే తెలియును. వీరు కనుక గవఁ

మెంటువారు దండించినను లక్ష్యపెట్టక ధైర్యముతో భరించి మహాత్ముని శాంతిసూత్రము భిన్నముగాకుండ సత్యాగ్రహ సమరము జరిపి విజయవిఖ్యాతు లైనారుగాని మఱొక రెవ్వ రట్లు చేయగలరు !

వి—ఒరే ! నాఁడు మహమ్మదాలీగారు స్వరాజ్య ధ్వజ మెత్తినప్పు డిచ్చిన యుపన్యాస మెంత గంభీరముగానున్నదో చూడుఁడు.

సు—ఆయన నిజముగా మూర్తీభవించిన శాంత దేవతయోయనునట్లగుపడుచుండెను ! ఇంతకును ఆతని గంభీరతం కంఠ మాధుర్య మెందఱిని లోఁగొన్నదికాదు !

వి—ఆతఁడు ధ్వజమెత్తబోవుచున్నప్పుడు చేయు మన్న ప్రమాణమును వినియు నవ్వని కద్దానిని తిరస్కరింప మనస్సొప్పును ! ఔను ! హిందూ మహమ్మదీయ సమ్మేళనమే కదా స్వరాజ్య గ్రహణమునకు ప్రథమ సోపానము !

భూ—దానికేమిగాని నాఁడు శాంతమూర్తియగు శ్యామసుందర చక్రవర్తి భీకరోపన్యాసము గావించి మదులను గొప్పగా మూవ్ (Move)

చేశాఁడురా ! అతఁడు నిజముగా టియర్స్ (Tears) ట్రేస్ (Trace) చేశాఁడురా !

వై—అతఁడు Council entry కి Dead against. అందుచేతనే దాసుగారి తీర్మానమునకు వ్యతిరేకముగా నట్లు వాదించెనో చూచితివా !

భూ—కాని తుదకాతని వాదము నిరుపయోగకారి యయ్యెను. Majority దాసువంకనే అధిక మయ్యెను !

వై—ఆ మరునాఁడు కాంగ్రెసు క్రీడు మార్పు చేయు తలంపుతో రామప్రసాద మిశ్రగారు "స్వరాజ్య" మను మాట తీసి "సంపూర్ణ స్వాతంత్ర్య" మని వాడుఁడని ఉపపాదించఁగా మౌలానా అజాద్ శోభానిగారు, గౌరీశంకర మిశ్రగారు దానినే బలపరచిరి.

సు—అయినా ఏమోగాని గోపాలకృష్ణయ్యగారు, షౌకతాలిగారు, సరోజినిదేవిగారు మార్పవద్దని చెప్పిరే ! కడకు నాతీర్మానము నెగ్గినదికాదు.

వి—నిన్నటిదినమున మహమ్మదలీగారు స్వచ్ఛంద సేవకుల సంఖ్య అభివృద్ధిచేయుఁడనియు అసహాయోద్యమ తీర్మానములననుసరించి దీక్షతోఁ

పని చేయుండనియు చెప్పిరి.

ప్రి—సరోజినీ దేవిగారు అకాలీలు చేయుచున్న జాతి సంగ్రామమునకు హిందూ దేశమున జను లెల్లరు ధన సహాయము మనుష్య సహాయము చేయుండని చెప్పిరి.

సు—అవు నాతీర్మానము కిచ్లూగారిచే నామోదింపఁబడెనుకదా!

శాస్త్రి—వైకుంఠం! కెన్యాలో కాంగ్రెస్ జరుగునటకదా!

వై—ఔను. నిన్నటిసభలో చెప్పిరి వినలేదా! అచ్చటికేకదా శ్రీమతి సరోజినీదేవిగారు, జార్జి జోసఫుగారును వెళ్ళవలయునని తీర్మానింపఁబడినది!

అని వారిట్లు సంభాషించుకొనుచు, రేపు తమ పురంబునకు బోనిశ్చయించుకొని నిద్దురబోయిరి

—♦ సప్తమ రంగము ♦—

కాకినాడ రైలుస్టేషను.

మఱునాడు మన మిత్రబృందము మెయిలువేళకు ప్లాటుఫారముమీఁదకు వచ్చి నిలువఁబడి నానా

విధముల ముచ్చటించుకొనసాగిరి. కొంతవడికటకు ధూమశకటము వచ్చెను. వారందఱును ట్రెయిన్ లో నెక్కఁబడిరి. ధూమశకటము "కీ" యని యఱచి తాను కదలుచున్నానని చెప్పుచు నడువసాగెను. తమ కంపార్టుమెంటులోఁ గూర్చుండి మిత్రబృందమిట్లు సంభాషించుకొనిరి.

వైకుం—ఒరే! కాంగ్రెసు మొత్తమామీఁద జయప్రదముగానే జరిగిందిరా! దానికంతకు శాంతి సైన్యమే ముఖ్యకారణము. తుపా నెంతగగ్గోలు పెట్టినను బను లంత సుందరముగ నీ వాలంటీరులే కాదూ తయారుచేసిరి! వీరు పాపము గాత్రింబవళ్ళు నిద్రమానుకొని స్వార్థత్యాగము చూపకున్నచో ఈ కాంగ్రెసు చాల రసాభాసమై యుండును. కాంగ్రెసుకై వ్యాపకములను విడనాడి నాబాంధో యని పనిచేసినవారియెడ ఆహ్వానసంఘమువారట్లు ప్రవర్తించుట మిక్కిలి శోచనీయము. వాలంటీర్ల యధిపతిగూడ తనవారినిగూర్చి యంతశ్రద్ధదీసికొన్నట్లు గనఁబడదు.

ప్రభా—నీవన్నది సత్యమేగాని శాంతిసైన్యమువారు కూడ కొన్నిసమయములందు తమ గౌరవమును

నిల్పుకొనజాలక పోయిరి అది మిగుల విచారక
రమైన సంగతి!

భూష—దీనిమాట కేమిగాని అకాలీలసంగతి కేమి
దాయకముగ నుండెను! వారు తమ పండితిలో
నికి సాదరముతో నెవ్వరిని రానీయరు, అట్లు
వచ్చిన వారి చెప్పులనుడిపి అంకెలు వేసి యతి
జాగ్రత్తతో భద్రపరచి మరల నిచ్చుచుండిరి!
అదియే వారి సుగుణములను వెల్లడించుచున్న
ది. వారు తమ పంకాటి స్తంభములకు తమ విగ
త్వమును ప్రకటించు పటములు గట్టిరి. ముంగళ
సింగుయొక్క యుపన్యాసములవలనను, తేజసిం
గు మతోపదేశములవలనను చాలమందికి వారి
యుదారగుణములును దేశ ధైర్యసాహసాదు
లున్నూ బాగుగా బోధపడెను.

అని వారు సంభాషించుకొనుచుండగా
భూసుశకటము వాల్తేరుదగ్గఱకు వచ్చి నిల్చెను.
మన మిత్రసప్తక మచ్చటదిగి కాఫీక్లబ్బులో నూరి
యింత బొట్టిలో పోసుకొని యటనుండి బండ్లు క
ట్టించుకొని వారిగృహంబులకు బోయిరి.

—సమాప్తము—

END OF
TITLE